:: “ శ్రీమద్భగవద్గీత ” - కార్యక్రమ ముగింపులో ... :: (04.10.2020)

01. పల్లవి : చిన్నశిశువు చిన్నిశిశువు ।
ఎన్నడు చూడమమ్మ ఇటువంటి శిశువు ॥ ॥ చిన్నిశిశువు ॥

02. చరణం : తోయంపు కురులతోడ తూగేటి శిరసు, చింత- ।
కాయలవంటి జడల గములతోడ ।
మ్రోయుచున్న కనకపు మువ్వల పాదాలతోడ ।
పాయక యశోద వెంట పారాడు శిశువు ॥ ॥ చిన్నిశిశువు ॥

03. చరణం : ముద్దుల వ్రేళ్ళతోడ మొరవంక యుంగరాల ।
నిద్దపు చేతుల పైడిబొద్దులతోడ ।
అద్దపు చెక్కులతోడ అప్పలప్పలనినంత ।
గద్దించి యశోదమేను కౌగిలించు శిశువు ॥ ॥ చిన్నిశిశువు ॥

04. చరణం : బలుపైన పొట్టమీది పాల చారలతోడ ।
నులివేడి వెన్నతిన్న నోరితోడ ।
చెలగి నేడిదే వచ్చి శ్రీ వేంకటాద్రిపై ।
నిలిచి లోకములెల్ల నిలిపిన శిశువు ॥ ॥ చిన్నిశిశువు ॥

\- - -